క్లుప్తంగా

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

తుంగతుర్తి : మండల కేంద్రంలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం 2025 క్యాలెండర్‌ను ఆ సంఘం నాయకులు శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ రాంమూర్తి, ప్రధాన కార్యదర్శి చిత్తలూరి యాదగిరి, గుండగాని రాములగౌడ్, పులుసు వెంకటనారాయణగౌడ్, పులుసు వెంకన్న, తోట్ల సుధాకర్, గోపగాని వెంకన్న పాల్గొన్నారు.

ఇంటి పన్నులు సకాలంలో చెల్లించాలి

అర్వపల్లి : ఇంటి పన్నులను ప్రజలు సకాలంలో చెల్లించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని జాజిరెడ్డిగూడెం పంచాయతీ కార్యదర్శి నెహ్రూ నాయక్ కోరారు. గ్రామంలో శనివారం ఇంటి పన్నుల వసూలును నిర్వహించారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఈ ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 4.26లక్షల ఇంటి పన్నుల వసూలు లక్ష్యం కాగా.. ఇప్పటి వరకు రూ. 3లక్షల వరకు వసూలు అయ్యాయని తెలిపారు. మిగిలిన వారు కూడా వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిల్ కలెక్టర్ మాగి నాగయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎస్ఐ చర్చి వార్షికోత్సవం



ప్రార్థనలు నిర్వహిస్తున్న క్రైస్తవులు

నాగారం : ఈటూరు గ్రామంలోని సీఎస్ఐ చర్చి నాలుగవ వార్షికోత్సవాలను క్రైస్తవులు శనివారం ఘనంగా నిర్వహించారు. వేడుకలకు డయాసిస్ మినిస్ట్రీరియల్ సెక్రటరీ, పాస్టేట్ గ్రూప్ చైర్మన్ రెవరెండ్ డి.పురుషోత్తం ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘ కాపరి రేవ్ జయరాజ్, వినీల్‌జాయ్, ప్రసన్న, గ్రూప్ సెక్రటరీ కదారి సోమయ్య, పాస్టేట్ సెక్రటరీ జక్కుల రాజు, కంచి యాకయ్య, వెంకన్న, గుండ్ల సాయిబాబు, గుండ్ల వీరస్వామి, సైదులు, దాసరి ముత్తయ్య, కంచి సుజాత, గుండ్ల సుజాత, గుండ్ల కోమమ్మ, సౌజన్య, వెన్నెల, రజిత, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మల్లేష్‌యాదవ్



మల్లేష్‌యాదవ్‌ను సన్మానిస్తున్న నాయకులు

అర్వపల్లి : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన బుడిగె మల్లేష్‌యాదవ్ యాదవ విద్యావంతుల వేదిక జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జ్‌గా నియమితులయ్యారు. దీంతో శనివారం మల్లేష్‌యాదవ్‌ను యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్‌యాదవ్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జటంగి వీరస్వామి, ముద్ద భిక్షపతియాదవ్ సన్మానించారు. కార్యక్రమంలో లీగల్‌సెల్ అధ్యక్షుడు ఎస్. రాజు, కంబాలపల్లి శ్రీనివాస్, మాండ్ర మల్లయ్యయాదవ్, భాస్కర్, నారబోయిన వెంకట్, సత్యం, గురుస్వామి, సతీష్, కృష్ణ పాల్గొన్నారు.

కంఠమహేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాలు



బోనాలతో వెళ్తున్న గౌడ కులస్తులు

నూతనకల్ : మండల కేంద్రంలో శ్రీసురమాంబ కంఠమహేశ్వర స్వామి కల్యాణ పంచమ వార్షికోత్సవాలు శనివారం కొనసాగాయి. వేడుకల్లో భాగంగా గౌడ కులస్తులు బోనాలతో తరలివెళ్లారు. సురాంబ కంఠమహేశ్వర స్వాముల కల్యాణం అనంతరం దేవతామూర్తులకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

కనుల పండువగా హనుమంతుడి ఊరేగింపు

మునగాల : మునగాల మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర హనుమాన్ ఆలయ 65వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం గ్రామ పురవీధుల్లో హనుమంతుడి ఊరేగింపును మహిళా భక్త సమాజం ఆధ్వర్యంలో కనుల పండువగా నిర్వహించారు. ఇటీవల దాతలు అందజేసిన రథంపై స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి ఊరేగింపు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు తూముల వీరస్వామి, గంధం అంజయ్య, మరువాడ ఆంజనేయశర్మ, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

సాగునీటికి సకల ప్రయత్నాలు

- ఎస్సారెస్పీ జలాలు తమకే అందాలని కొందరు రైతుల ఆరాటం
- ప్రధాన కాలువ గేట్లకే వెల్డింగ్ పెట్టి నీటి అడ్డగింపు
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



వెల్డింగ్ పెట్టిన గేట్ (ఫైల్)

ఆత్మకూర్(ఎస్) : ఎస్సారెస్పీ జలాలు సక్రమంగా రాకపోవడంతో సాగు నీటి కోసం ఆత్మకూరు, పెన్‌పహాడ్, మోతె మండలాల రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో 70, 71 డీబీఎం కాలువల ద్వారా ఎస్సీరెస్పీ నీరు పారుతున్నప్పటికీ కొన్ని ప్రాంతాల రైతులకు మాత్రం నీరు అంతంత మాత్రంగానే అందుతోంది.

నీటి కోసం తిప్పలు..

సాగునీటి కోసం కొంతమంది రైతులు ఇష్టారీతిన ప్రయత్నాలు చేస్తున్నారు. ఆత్మకూరు మండలంలో 71 డీబీఎం కాలువ 36ఎల్ వద్ద విడిపోతుంది. అక్కడ నుంచి పెన్‌పహాడ్, మోతె మండలాలకు సాగు నీరు వెళ్లాల్సి ఉంటుంది. అయితే నీటిని మళ్లించే గేట్‌కు కొంతమంది రైతులు ఏకంగా వెల్డింగ్ చేయించారు. దీంతో సాగు నీరు పెన్‌పహాడ్ మండల వాసులకు చేరడం ఆగిపోయింది. నీళ్లు ఎందుకు రావడంలేదని తెలుసుకునేందుకు పెన్‌పహాడ్ రైతులు కొందరు 71 డీబీఎం కాలువ 36ఎల్ వద్దకు చేరుకొని పరిశీలించగా గేట్‌కు వెల్డింగ్ పెట్టి ఉంది. దీంతో వారంతా ఆశ్చర్యానికి గురయ్యారు. వెంటనే గేట్ వెల్డింగ్‌ను తొలగించి తమ ప్రాంతానికి నీరు వెళ్లేలా ప్రయత్నాలు చేశారు.

కొన్ని ప్రాంతాలకే జలాలు..!

సాగు నీటికి కేటాయించిన ఎస్సారెస్పీ నీళ్లు గత కొంతకాలంగా ఒకే ప్రాంతానికి వదులుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో పాటు ప్రధాన కాలువకు ఒకచోట వెల్డింగ్ పెట్టినప్పటికీ అధికారులకు విషయం తెలవకపోవడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎస్సారెస్పీ నీటి సరఫరాపై అధికారులు వివక్ష చూపుతున్నారని ఆరోపిస్తున్నారు. అధికారుల అలసత్వంతో తమ పంటలు ఎండిపోతున్నాయని, నీటి కోసం రైతుల మధ్య ఘర్షణ తలెత్తే పరిస్థితి వస్తుందని రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా అన్ని ప్రాంతాలకు నీరు వచ్చేలా చూడాలని అధికారులను కోరుతున్నారు.

విజేతలకు బహుమతులు అందజేత



బహుమతులు అందజేస్తున్న కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట : గణతంత్ర దినోత్సవం సందర్భంగా పబ్లిక్ క్లబ్ ఆధ్వర్యంలో సభ్యులకు క్రీడలు నిర్వహించారు. క్రీడల్లో గెలుపొందిన వారికి శనివారం పీసీసీ సభ్యుడు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు బత్తిని వెంకటేశ్వర్లు, శెనగాని రాంబాబుగౌడ్, గవ్వా కేశవరెడ్డి, చల్లా సత్యనారాయణ, పబ్లిక్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో తప్పుల తడకగా కులగణన



మాట్లాడుతున్న పుట్టా కిషోర్

సూర్యాపేటటౌన్ : రాష్ట్రంలో కులగణనను తప్పుల తడకగా చేశారని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, మున్నూరు కాపు సంఘం నాయకుడు పుట్టా కిషోర్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవన్‌లో మున్నూరు కాపు సీనియర్ నాయకులతోపాటు బీసీ సంఘాల నాయకులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2011లో నిర్వహించిన సమగ్ర కులగణన సర్వేలో మున్నూరు కాపులు 25 లక్షల మంది ఉంటే ప్రస్తుతం 13 లక్షల మందిని చూపించడం అన్యాయమన్నారు. 3శాతం ఉన్న ఓసీలను 10 శాతానికి పెంచారని తెలిపారు. ఈ సర్వే తప్పని ప్రభుత్వం ఒప్పుకొని మళ్లీ సర్వే చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీల ఉద్యమాన్ని మొదలుపెట్టి రాజ్యాంగబద్ధంగా వాటా సాధించుకుంటామన్నారు. ఈ సమావేశంలో మున్నూరు కాపు సంఘం సీనియర్ నాయకులు నల్లగుంట్ల అయోధ్య, డేగల జనార్దన్, రాంబాబు, సముద్రాల మనోహర్, గోనె సందీప్, కడియం శ్రీను, గోనె సతీష్, దంతాల వెంకటేశ్వర్లు, గోనే అశోక్, దంతాల కొండల్ పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల కల్యాణం



సీతారాముల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

తుంగతుర్తి : కర్విరాలలో నూతనంగా నిర్మించిన సీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై కల్యాణాన్ని తిలకించారు. కార్యక్రమంలో పూజారి అనంతరామ శాస్త్రి, వెంకన్నమాదవ్, ఆలయ కమిటీ చైర్మన్ జనార్దన్, ఆలయ కమిటీ సభ్యులు వెంకన్న, మల్లయ్య, నరేష్, భాస్కర్, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

20న చలో హైదరాబాద్

అర్వపల్లి : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20న సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ తుంగతుర్తి సబ్ డివిజన్ కార్యదర్శి బొడ్డు శంకర్ కోరారు. శనివారం విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలులో విఫలమైందని విమర్శించారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, పెద్దలింగయ్య, మధుకర్, బయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి నివాళి

అర్వపల్లి : బొల్లంపల్లి గ్రామానికి చెందిన మండల సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఖమ్మంపాటి రామచంద్రు శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. మృతుడికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్ నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఖమ్మంపాటి వెంకటేష్, నర్సింగ కృష్ణమూర్తి, మేకల రాంబాబు, కేశగాని మహేశ్వర్, జెర్రిపోతుల సోమయ్య, బింగి కృష్ణమూర్తి, షరీఫ్, సైదులు, అంతయ్య, రాజారాములు, కార్తిక్, జహంగీర్ ఉన్నారు.

మహాధర్నాను జయప్రదం చేయాలి



నాగారం : మాట్లాడుతున్న పులుసు సత్యం

నాగారం : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు నిరసనగా ఈ నెల 10న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టే మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పులుసు సత్యం కోరారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమాశంలో పాల్గొని మాట్లాడారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా బీజేపీ ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి, మండల కమిటీ సభ్యులు గుడపూరి వెంకటేశ్వర్లు, మల్లయ్య, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : గొల్ల కురుమల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 10న తలపెట్టిన చలో ఇందిరా పార్క్ మహాధర్నాను జయప్రదం చేయాలని గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి కోరారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌లో గొర్రెల పెంపకందారులకు కావాల్సిన ఎన్‌సీడీసీ నిధులు సరిపడా కేటాయించలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

చలో హైదరాబాద్‌ను జయప్రదం చేయాలి

కేంద్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ ఈ నెల 10న హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు రణపంగ కృష్ణ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బడ్జెట్ ప్రజా వ్యతిరేకమైందని అన్నారు. కేవలం కార్పొరేట్లకు అనుకూలమైన బడ్జెట్‌గా ఉందని విమర్శించారు. ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో జరిగే ధర్నాలో కార్మికులు, ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



మాట్లాడుతున్న డీఆర్‌డీఓ అప్పారావు

చివ్వెంల : ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని డీఆర్‌డీఓ అప్పారావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో డీపీఎంలు, ఎంపీఎంలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆరోగ్యానికి సంబంధించిన పలు అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. అందరూ సమతుల్య ఆహారం తీసుకోవాలని, చేతులను పరిశుభ్రంగా చేసుకోవాలని అన్నారు. మహిళలు, బాలింతలు, గర్భిణులు అంగన్‌వాడీ ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ నివారణ చర్యలు చేపట్టాలన్నారు. రసాయనిక ఎరువులు, తగ్గించి, సేంద్రియ ఎరువులు వినియోగించాలన్నారు. సెర్ప్ సిబ్బంది గ్రామాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, ఆరోగ్యకర గ్రామాలుగా తీర్చిదిద్దాలని కోరారు. కార్యక్రమంలో ఏపీడీ సురేష్, డీపీఎంలు ఆంజనేయులు, రత్తయ్య, లక్ష్మీనారాయణ, గోవింద్, ఎంపీఎంలు, సీసీలు పాల్గొన్నారు.

స్వీట్లు వద్దు.. మొక్కలు ముద్దు

- అర్వపల్లి జడ్పీహెచ్‌ఎస్‌లో వినూత్న కార్యక్రమం
- విద్యార్థులు, ఉపాధ్యాయుల జన్మదినం సందర్భంగా మొక్కలు నాటే ప్రోగ్రాం
- పాఠశాలలో పచ్చదనం, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక శ్రద్ధ



పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలు

అర్వపల్లి : అర్వపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు. పాఠశాల పచ్చదనంతో ఉండాలని, పర్యావరణాన్ని కాపాడాలనే లక్ష్యంతో పుట్టిన రోజున స్వీట్లు వద్దు.. మొక్కలు ముద్దు అనే నినాదంతో ముందుకెళ్తున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ జన్మదినం రోజు మిఠాయిలు పంచకుండా తప్పనిసరిగా మొక్కలు నాటాలని నిర్ణయించారు. కొన్ని నెలలుగా పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు.

మొక్కలు నాటి.. ట్రీ గార్డుల ఏర్పాటు

పాఠశాలలో కొన్ని నెలలుగా విద్యార్థులు, ఉపాధ్యాయులు జన్మదినం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడున్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి ట్రీగార్డులను ఏర్పాటు చేస్తున్నారు. మొక్కలు నాటిన వారు ఆ పాఠశాలలో చదువుకున్నంత కాలం వాటి సంరక్షణ చేపట్టేలా బాధ్యత తీసుకుంటున్నారు.

పుట్టినరోజు మొక్క నాటా



“ఇటీవల నా జన్మదినం సందర్భంగా మిఠాయిలు పంచకుండా మా స్నేహితులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్క నాటాను. ఉపాధ్యాయులు ఈ మొక్కకు రక్షణగా ట్రీగార్డు ఏర్పాటు చేశారు. మా పాఠశాలలో మొక్కను నాటి సంరక్షించడం సంతోషంగా ఉంది.

– కె.నందీశ్వరి, 10వ తరగతి

పర్యావరణ పరిరక్షణకు..



“పాఠశాలలో పచ్చదనం, పర్యావరణ పరిరక్షణ కోసం వినూత్నంగా స్వీట్లు వద్దు.. మొక్కలు ముద్దు అనే కార్యక్రమాన్ని చేపడుతున్నాం. ప్రతి విద్యార్థి వారి జన్మదినం సందర్భంగా మొక్క నాటి పెంచేలా చేస్తున్నాం. మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం.

– ఎం.విజయలక్ష్మి, హెచ్‌ఎం

డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని



చివ్వెంల : స్వీట్లు పంపిణీ చేస్తున్న సంకినేని

చివ్వెంల : డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. ఢిల్లీలో బీజేపీ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శనివారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సంబరాలు నిర్వహించారు. బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. తెలంగాణలో కూడా ప్రజలు బీజేపీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సలిగంటి వీరేంద్ర, ఎండీ అబీబ్, చల్లమల్ల నర్సింహ, పలస మల్సూర్ గౌడ్, నంద్యాల సైదులు, తాళ్లపల్లి మధు, మాధవరపు అనిల్, గోగుల రమేష్, పందిరి రాంరెడ్డి, ఉప్పు శ్రీనివాస్, రాపర్తి వెంకన్న, ధరావతు శ్రీనివాస్ నాయక్, నెమ్మాది సురేష్, గుండగాని జాని గౌడ్, కోడి లింగయ్య, బండపల్లి శ్రీనివాస్, సూకల శైలేందర్, వాంకుడోతు శ్రీనివాస్, నాగేశ్వరి, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపు సంబరాలు

తుంగతుర్తి : ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ గెలుపొందడం హర్షణీయమని బీజేపీ రాష్ట్ర నాయకుడు సంకినేని రవీందర్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు, మండల అధ్యక్షుడు నారాయణదాస్ నాగరాజు, కత్తుల నరేష్, సుధాకర్, రఫీక్, లింగయ్య, భాషా, రవి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించడంతో ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో అర్వపల్లిలో శనివారం సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు కూర శంకర్, గాజుల మహేందర్, బైరబోయిన నాగయ్య, మారపాక రాములు, నల్లగుంట్ల నరేష్, జిన్నె అశ్విన్, బింగి రమేష్, వాకిటి కృష్ణమూర్తి, కుంభం గణేష్, దిలీప్‌రెడ్డి, చవ్వ సురేష్, పులకరం నాగరాజు, లునావత్ సంతోష్ పాల్గొన్నారు.

మద్దిరాల : ఢిల్లీ శాసన సభ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ విజయం సాధించడం పట్ల పార్టీ మండల అధ్యక్షుడు వడ్డాణం కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం సంబరాలు జరుపుకున్నారు. బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

నూతనకల్ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపొందడం పట్ల బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాల్లో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాప రవికుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు మద్ది సంజీవరెడ్డి, మాదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, బూడిద మురళి, మారగాని ముత్తయ్య పాల్గొన్నారు.



తుంగతుర్తి : కేక్ కట్ చేస్తున్న నాయకులు



అర్వపల్లి : సంబరాలు చేసుకుంటున్న నాయకులు

ప్రకృతి వ్యవసాయం చేయాలి

చిలుకూరు : ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేయడం ద్వారా నాణ్యమైన ఆహార ఉత్పత్తులను పండించవచ్చని వ్యవసాయ, సామాజిక కార్యకర్త మొలుగూరి గోపయ్య అన్నారు. చిలుకూరు మండలం బేతవోలు, సీతారాంపురం, నారాయణపురం, సీత్లాతండా, దూద్యాతండా, జానకీనగర్ తండాల్లో శనివారం నిర్వహించిన రైతు చైతన్య యాత్రలో పాల్గొని మాట్లాడారు. నేల ఆరోగ్యంగా ఉండాలంటే జీవామృతం, ఘన జీవామృతం వాడాలన్నారు. నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యమని, పంట ఆరోగ్యమే మన ఆరోగ్యమన్నారు. పలు విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

గురప్పస్వామి విగ్రహ ప్రతిష్ఠ



వేడుకల్లో పాల్గొన్న గ్రామస్తులు

మునగాల : మండలంలోని తాడువాయి గ్రామ పంచాయతీ పరిధిలో పునర్నిర్మించిన గురప్పస్వామి ఆలయంలో శనివారం విగ్రహం, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేద పండితులు వెంకటనారాయణశర్మ, సత్యనారాయణశర్మ, కిశోర్‌శర్మ బృందం ఆధ్వర్యంలో స్థానిక గ్రామ పురోహితులు వారణాసి సత్యనారాయణశర్మ, రాజేంద్రప్రసాద్‌శర్మలు వేతమంత్రాలతో గురప్పస్వామితో పాటు లింగమంతులస్వామి విగ్రహాలను ప్రతిష్ఠించారు. వేలాదిగా భక్తులు తరలివచ్చి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య పాల్గొన్నారు.

ఏఎస్ఐకి సన్మానం

కోదాడరూరల్ : కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కయ్యూం ఇటీవల ఏఎస్ఐగా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా శనివారం పోలీస్ స్టేషన్‌లో టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో పోలంపల్లి శ్రీను, సిద్దెల రాంబాబు, శ్రీను, ఏసు, హుస్సేన్, సైదులు, వెంకటనారాయణ పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్వపరిపాలన వేడుకలు



సూర్యాపేట టౌన్ : స్వపరిపాలన వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

సూర్యాపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని జీఆర్ వివేకావాణి పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ పాత్రలు పోషించి అలరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ గుడిమళ్ల సంతోష్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : మండల పరిధిలోని కోటపహాడ్ ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు ప్రజాప్రతినిధులుగా, ప్రభుత్వ అధికారులుగా, ఉపాధ్యాయులుగా అభినయించి అబ్బురపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శోభ, ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి, సుధీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతనకల్ : మాచనపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు అంగన్‌వాడీ సూపర్‌వైజర్, టీచర్లు, ఆయాలుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. ప్రతిభ కనర్చిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ మంజులత రెడ్డి, శశికళ, మంగమ్మ, ఎల్లమ్మ పాల్గొన్నారు.



ఆత్మకూర్ (ఎస్) : కోటపహాడ్‌లో..



నూతనకల్ : మాచనపల్లిలో..

గోదావరి జలాలతో రైతులను ఆదుకోవాలి

నూతనకల్ : శ్రీరాంసాగర్ రెండో దశ ద్వారా గోదావరి జలాలను విడుదల చేసి మండల రైతులను ఆదుకోవాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేసోజు మధు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం నూతనకల్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. శ్రీరాంసాగర్ రెండో దశ ద్వారా గత పది సంవత్సరాలుగా రైతులకు గోదావరి జలాలు అందించారని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కాల్వల్లో నీరు పారడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 96డీబీఎం పరిధిలోని ప్రతి గ్రామానికి సాగునీటిని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్, ఐఎఫ్‌టీయూ, పీడీఎస్‌యూ నాయకులు మున్నా అశోక్, ఉప్పునూతల రాజు, కొప్పుల మణికుమార్, కూసు ఉప్పలయ్య, సందీప్, మహేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ, ఆర్థికసాయం

తుంగతుర్తి : అన్నారం గ్రామానికి చెందిన తండ రాజయ్య ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుంచి జారిపడి మృతి చెందాడు. ఈ సందర్భంగా జిల్లా గౌడ ఉద్యోగస్తుల సంక్షేమ సంఘం నాయకులు శనివారం మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బెల్లంకొండ రాంమూర్తి, చిత్తలూరి యాదగిరి, నాయకులు గుండగాని రాములుగౌడ్ పాల్గొన్నారు.

తిరుమలగిరి : తాటిపాముల గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు బొనసి వెంకన్న తల్లి బొనసి లింగమ్మ ఇటీవల మృతి చెందింది. బాధిత కుటుంబానికి శనివారం బీఆర్ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోటగిరి నరేష్, ప్రధాన కార్యదర్శి ఎర్ర సుధాకర్, ఎర్ర శ్రీనివాస్, కార్పోతుల అంజయ్య, మాజీ ఉపసర్పంచ్ నాయిని మల్లయ్య, ఐల ఉపేందర్, భూపతి కొమరయ్య, యమగాని ఐలయ్య, దయా యాదవ్, పెరుమాండ్ల పురుషోత్తం, భాషపాక స్వామి, పోలోజు వెంకటాచారి, పొట్టి భిక్షం పాల్గొన్నారు.

అర్వపల్లి : కొమ్మాల గ్రామానికి చెందిన రాచకొండ రమణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో మృతుడి కుటుంబీకులను శనివారం జాజిరెడ్డిగూడెం ఉమ్మడి మండల పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి పరామర్శించి రూ. 5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుక్కడపు సైదులు, దేవస్థాన ధర్మకర్త బచ్చుటి ప్రవీణ్, గంగదెరి శ్రీనివాస్, సైదిరెడ్డి, వీరభద్రం, వెంకటాద్రి, సోమయ్య, వెంకన్న పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడిగా రాయపూడి

కోదాడ రూరల్ : ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా కోదాడ పట్టణానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు రాయపూడి వెంకటనారాయణ నియామకమయ్యారు. శనివారం కోదాడ పట్టణంలో జరిగిన కార్యక్రమంలో ఆయనకు సంఘం జిల్లా అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వరరావు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్యబాబు, వంగవీటి శ్రీనివాసరావు, పందిరి సత్యనారాయణ పాల్గొన్నారు.



నియామకపత్రం అందుకుంటున్న రాయపూడి